చక్రపాణిగారికి ఒక అమృతపాత్ర నందివ్వబోతాడు ... అది చూస్తూనే "ఇదేంటీ .. ఛండాలం ... యిదెవుడు తాగుతాడు... నా కిదొద్దు... స్కాచ్‌విస్కీ వుంటే తెప్పిచ్చు..." అని నసుగుతాడు చక్రపాణిగారు ... ఇంద్రుడు వెలవెలబోతాడు...

''అవును ప్రభూ!... చక్కన్నగారికి అమృతం అంటేనే అసహ్యం..." అంటుంది రంభ. ఇంద్రుడు రంభను మింగేట్లు చూస్తాడు. మరుక్షణం 'స్కాచ్‌విస్కీ బాటిల్' గ్లాసుతోసహా చక్రపాణిగారి పక్కనున్న టేబిల్‌మీద కనిపిస్తుంది. ఒక చేత్తో సిగరెట్ కాలుస్తూ మరొక చేత్తో విస్కీగ్లాసు తీసుకుంటాడు. ఇంద్రుడు అమృతం సేవిస్తూ, రంభనుకూడా తీసుకోమంటాడు. చక్రపాణిగారు కొప్పడతారు ఒద్దని సౌంజ్ఞతో చెప్తుంది రంభ... ఇంద్రుడి కండ్లు నిప్పుకణాల్లా ఎర్రబడతాయి.

"ఇంతకీ నన్నెందుకు తీసుకొచ్చినట్టు?... చెప్పనేలేదే!"

"మీతో ఒక గొప్ప పనివుండే తీసుకొచ్చాం చక్కన్నగారూ!" అంటుంది రంభ.

''నాతో మీ కేం పని!......ఊఁ!......అన్నట్టు నా కవతల షూటింగుందే!...పదిగంటలకి నే నక్కడుండాల్నే...''

రంభ ఖంగారుపడిపోతూ, "చక్కన్నగారూ! మీరు యి త్వరగా వెళ్ళడానికి వీల్లేదు. మీరు కొంతకాలం వుండి యిక్క నాకోసం చిత్రం తీసే ఏర్పాట్లు చేయించాలి... ఏది కావాలన క్షణంలో సమకూర్చగల ఇంద్రలోకం యిది...''

"క్షణంలో మీ రేం జేసినా, కథనీ, టెక్నిషియన్లనీ క్షణం తయారుజేయలేరే... మాయం జెయ్యడం, మాయంగాపడంలా తేలికపన్లు గావియ్యన్నీ... అయినా మీ కెందు కా స్టుడియోల పిక్చర్లూ – పన్లేనిపనిగాకపోతే ..ఊఁ...''

ఇంద్రుడు తలపట్టుకుని ఒక్క నిట్టూర్పు విడుస్తాడు...

రంభ అనునయంగా కాస్త చక్రపాణిగారి దగ్గరకు జ "నాకోసమే చక్కన్నగారూ! భూలోకంనుండి వచ్చినప్పట్ను నాకు నటించాలనే కోర్కె తీవ్రరూపం దాల్చింది. మీ చిత్రం మీరు చెప్పినట్లు విని ఎంతో ఉత్సాహంతో నటించాను... ఎ కలలు కన్నాను... కాని ఆ చిత్రం పూర్తి చేసే భాగ్యం లేకుండాపోయింది..."

''దాని కింత గొడవెందుకూ!...మళ్ళీ నువ్వే అక్కడి కొ పోలా!... అక్కడే ఏదో ఒకేషం ఏస్తే పోయేదానికి. నీ ఒ దానికోసం యింతదూరంలో వేరే స్టుడియో ఎందుకూ...'

''పర్వాలేదు చక్కన్నగారూ! నాకోసం దేవేంద్రులు కావాలన్నా సమకూరుస్తారు .. ఒక్క స్టుడియో ఏమిటి..."

''అప్సరేలే... ఇంద్రుడు నీచేతులో వున్నాడని నువ్వు స్టుడియోలు కట్టించొచ్చు... కాని యిక్కడికొచ్చి పిక్చరు తీ డుండొద్దూ!... పైగా యిక్కడ ఏంగావాలన్నా అక్కణ్ణి






''మరి బలిచక్రవర్తికధకు మాటలూ, పాటలూ కావాలిగా!... వాళ్ళంతా ...''

''అక్కణ్ణించి రావాల్సిందే ... అంతేగాదు యింకా చానామంది రావాలి... టెక్నీషియన్సూ, మ్యూజిక్కోళ్ళూ, కెమెరా, సౌండ్ ఎక్విప్‌మెంటూ, లైట్లూ, లైట్ బాయిసూ, ప్లేబేక్‌వాళ్ళూ, మిగతా ఆర్టిస్టు లందరూ అక్కణ్ణించి రావల్సిందే... యిక్కడో ళ్ళెవరూ పనికిరారు ...''

''ఎందుకని చక్కన్నగారూ ...? యిక్కడగూడా ఎందరో కళాకారు లున్నారే ...!'' అంటుంది రంభ కాస్త రోషంతో ...

''వుండొచ్చుగానీ, మా 'నేటివిటీ' రాదుగా! అట్లనుకుంటే మద్రాసులో ఆర్టిస్టులూ, టెక్నీషియన్లూ లేకనా – ఎక్స్ట్రా దగ్గర్నుంచీ బొంబాయినించే రావాలంటారు – మద్రాసులో హిందీ పిక్చర్ తీసే బొంబాయోళ్ళంతా... ఎవడి భాష వాడికి గొప్ప... ఊఁ!...రంభ తప్ప మిగతా అంతా మా వోళ్ల రావాల్సిందే...'' అని చక్రపాణిగారు అంటూండగానే అయిదుగురు గంధర్వులు 'ఆర్క్ లైట్సు'లా కండ్లు చెదిరేంత వెలుగుతో అక్కడ ప్రత్యక్షమై ఇంద్రుడు చెవులో ఏదో చెప్తారు—

వెంటనే ఇంద్రుడు రౌద్రాకారంతో చివాల్న లేచినిలబడి ''ఔరా! నే నెంత మూర్ఖుణ్ణి! మతిలేని రంభకోసం నా వివేకాన్ని కోల్పోయాను. అజ్ఞానంలో పడి అంతా మర్చిపోయాను. నా ఇంద్రత్వాన్నే కోల్పోయే పరిస్థితికి జారిపోయాను. ఈ అనర్థం అంతా యీ దౌర్భాగ్యురాలు రంభవల్ల జరిగింది,'' అని ఇంద్రుడు ఆవేశంతో అంటూంటే చక్రపాణిగారు తాపీగా మిగిలిన విస్కీ చివరిగుటక తాగి గ్లాసు టేబిలుమీద పెడతారు.

రంభ గజగజా వణుకుతూ నిలబడుతుంది – ఇంద్రు శపిస్తాడోనని.

''అంతేకాదు దేవేంద్రా, యీ మాయలమారి, మానవు యిక్కడకు రప్పించగలదు. తర్వాత మనకు స్థానం మానవులంటే వానరజాతి. ఇంద్రలోకం ధ్వంసం ఇతడిని తక్షణం పంపివెయ్యండి,'' అంటూ గ చెప్తుండగానే.

''ఇదుగో యీ క్షణమే,'' అంటూ ఇంద్రుడు మ మత్తుగా కూర్చున్న చక్రపాణిగారి చెయ్యి పట్టుకొని ఆస లాగి కింద పడేస్తాడు.

తనగదిలో మంచంమీద నిద్రపోతున్న చక్రపా దబుక్కున మంచంమీదనుంచి కిందపడి గొణుక్కు కూచుంటాడు.

*                *

మామూలుప్రకారం 'యువ'కు దీపావళి కథకోసం చేశారు చక్రపాణిగారు – తనే నేరుగా వచ్చి అడగాలనుకు రావడానికి కాలు బెణికి నడవలేకపోతున్నాననీ చెప్పారు.

''బాత్‌రూంలో జారిపడ్డారా?'' అని అడిగాను. ''అబ్బే మంచంమీదినించి ఎవరో తోసేసినట్టు పడ్డాను – ఎప్పుడ దట్టా,'' అన్నారు నవ్వుతూ.

నాకూ నవ్వొచ్చింది. బహుశా చక్రపాణిగారి విరోధి తోసేసివుంటాడు అనుకున్నాను. ''రంభా – చక్రపాణీయం' వచ్చి...దాని అనుబంధమే యిది.

———